

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 135 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 15, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అంబేద్కర్ వాదాన్ని ఆదమరుస్తున్నారు !







- అంబేద్కర్ వాదంలో అధికార నిర్లక్ష్యం
- మహనీయులను స్మరించనివ్వకుండా అడ్డుపడుతున్నది ఎవరు
- మహనీయుల ఆశయ సాధన మురిపం ఒక్కరోజేనా
- దేశాన్ని దేశానిర్దేశం చేసిన మహనీయులను పక్కన పెడుతున్నారు
- నామమాత్రపు కార్యక్రమాలతో నారాజు పాలు చేస్తున్నారు
- ప్రతిష్టాత్మకమైన విలువలను పక్కదారి పట్టిస్తున్నారు
- భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మారింది
- ఇండియాలో అడుగడుగునా అంబేద్కర్ వాదంపై దాడులు జరుగుతున్నాయి
- మనువాదం మహాశికరమై వెలుగొందుతుంది
- మతపరమైన స్వేచ్ఛకున్న గౌరవం దేశ రక్షణకు లేదు
- అంబేద్కర్ జయంతిలో ప్రభుత్వాల నిర్లక్ష్యం స్పష్టంగా కానొచ్చింది

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు వెలవెల పోయాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.దేశాన్ని నిర్దేశం చేసిన మహనీయునికి ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ సూటిగా నిలదీశారు.ఒకవైపు ప్రపంచం మొత్తం బాబా సాహెబ్ అంబేద్కర్ నినాదంతో జై భీమ్ అంటూ జై కొడుతుంటే భారతదేశంలో మనువాదం ముసుగులో మతవిద్వేషం ముసుగులో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆత్మ గౌరవాన్ని అవమానపరిచే విధంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు అధికారికంగా అంబేద్కర్ జయంతి నిర్వహించడానికి నిర్లక్ష్యం వహించిన తీరు సిగ్గుకరమన్నారు.దేశాన్ని పాలించడానికి ప్రభుత్వాలను మేల్కోవడానికి రాజ్యాంగాన్ని వాడుకుంటున్నారు తప్ప రాజ్యాంగ నిర్మాతను కొనియాడాలని కనీస పరిజ్ఞానం కల్పించబడకపోవడం రాజకీయ ప్రజా ప్రతినిధుల మానసిక స్థితిపై తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంవత్సరానికి ఒక్కసారి అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకుంటూ మహనీయుల ఆశయాలను స్మరించుకోవాల్సిన సందర్భాల్లో ఇలాంటి కుసంస్కృతి కలిగిన విధానాలను వెలుగులోనికి తీసుకురావడం అవమానకరమన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, కాన్సీరామ్ లాంటి మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించడానికి అధికార యంత్రాంగాలు ఎంతటి వెనుకబాటు తనాన్ని ప్రదర్శిస్తున్నాయో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రజల గమనిస్తున్నారన్న సంగతిని ప్రభుత్వాలు మర్చిపోతున్నాయని తెలిపారు.మతం కడుపునిండా తిండి పెట్టకపోయినా మనువాదం మనుషుల ఆత్మ గౌరవాన్ని బలపరచలేకపోయిన సమాజాన్ని సమూలంగా శాసించడానికి సమాజాన్ని సర్వం నాశనం పాలు చేయడానికి అలాంటి వాటిని గల్లి గల్లిన పెంచి పోషిస్తున్నారు తప్ప మహనీయుల ఆశయాలను మహనీయుల ఆత్మగౌరవలను మహనీయుల లక్ష్యాలను ప్రజలకు అందించడంలో మాత్రం ప్రభుత్వాలు విముఖత చూపుతున్నాయని దాన్ని దేశ ప్రజలు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల సందర్భంలో భారత రాజ్యాంగంపై ఎనలేని ప్రేమానురాగాలను ఎనలేని గౌరవాలను ఎనలేని ఆత్మాభిమానాలను కనపరుస్తున్న ప్రజా ప్రతినిధులు మంత్రులు నాయకులు ఎన్నికలు ముగిసిన మరుసటిరోజే భారత రాజ్యాంగంపై భారత రాజ్యాంగ నిర్మాత పై ముఖం చాటేయడం ఆత్మగౌరవం లేని వ్యక్తులతో సమానమని పోల్చి చెప్పారు.ఎక్కడ చూసినా అధికారిక కార్యాలయాల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అనుకున్న స్థాయిలో నిర్వహించకపోవడానికి ఇంతటి దిగజారుడుతనాన్ని ప్రదర్శించడం ఎప్పుడూ చూసి ఉండలేదన్నారు. ప్రభుత్వాలే అంతర్గతంగా అంబేద్కర్ జయంతి

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## ఈ విషయంలో మనమంతా ఏకమవుదాం

- చంద్రబాబు సహా దక్షిణాది రాష్ట్రాల సీఎంలకు రేవంత్ రెడ్డి లేఖ
- లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సీఎంలకు లేఖలు రాసిన రేవంత్ రెడ్డి
- జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ఆందోళన
- ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ సీఎంలకు రేవంత్ రెడ్డి లేఖ



7

## 70 నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టాం: పొంగులేటి

- విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పొంగులేటి
- ప్రత్యేక కల్లూరు నియోజకవర్గం ఏర్పాటు డీలిమిటేషన్ పై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య
- సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడి



2

## ఎండ తీవ్రత.. ప్రజలకు మంత్రి సీతక్క కీలక సూచనలు

5

- ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం బయటకు రావొద్దని సూచన
- మధ్యాహ్నం 11 నుంచి 3 గంటల వరకు బయటకు రావొద్దని సూచన
- ఉపాధి హామీ కార్మికులు జాగ్రత్తలు పాటించాలన్న సీతక్క

## రేవంత్ రెడ్డి 'బంట్రోతు' వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్

- తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసిందే కాంగ్రెస్ పార్టీ అని ఆగ్రహం
- ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతామన్నా రాద్ధాంతం ఏమిటని ప్రశ్న
- వెంకయ్యనాయుడు, సీపీ రాధాకృష్ణన్ దక్షిణాదివారు కాదా అని ప్రశ్న




2

## తెలంగాణలో మండుతున్న ఎండలు

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 నుంచి భానుడి భగభగ
- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్, వనపర్తి, కొమురంభీమ్ తదితర జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో బుధవారం వడగాలులు వీచే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి ఉత్తర, దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత 41 నుంచి 44 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువ కానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# వేసవి తీవ్రత పెరుగుతోంది

**వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్ఓ డా. ఏ. అప్పయ్య**



**హన్మకొండ, 14 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**




హనుమకొండ జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. రాబోయే రోజుల్లో మరింత ఎండలు తీవ్రంగా ఉండే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో పీహెచ్‌సీలు, పట్టణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు గ్రామ స్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఒఆర్ఎస్ ప్యాకెట్లను విస్తృతంగా పంపిణీ చేయడంతో పాటు, వడదెబ్బ నుంచి రక్షణకు అవసరమైన జాగ్రత్తలను వివరించాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్నందున అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు వెళ్లకపోవడం మంచిదని, తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పలుచని కాటన్ దుస్తులు ధరించడం, తలకు టోపీ లేదా రుమాలు కట్టుకోవడం, తరచూ నీరు లేదా ఒఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో జరుగుతున్న 100 రోజుల ఉపాధి పనుల్లో పాల్గొంటున్న కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పని మధ్యలో నీడలో విశ్రాంతి తీసుకోవడం, చల్లని నీటితో ముఖం, కళ్లను కడుక్కోవడం, తరచూ నీరు లేదా ఒఆర్ఎస్ తాగడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వడదెబ్బ లక్షణాలైన తల తిరగడం, కళ్ల ముందుకు చీకట్లు కనిపించడం, వాంతులు, ఛాతీ నొప్పి, అధిక అలసట వంటి సమస్యలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప పీహెచ్‌సీకి వెళ్లి వైద్య సేవలు పొందాలని సూచించారు. గ్రామాల్లో వృద్ధులు చెట్ల కింద లేదా ఇళ్ల గుమ్మాల వద్ద కూర్చుంటూ ఉంటారని, అయితే బయట గాలిలో కూడా వేడి తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున వారు కూడా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో చిన్నపిల్లలు ఎక్కువసేపు బయట ఆడుకునే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఎండలో బయటకు వెళ్లనీయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలు, ఆరోగ్య ఉపకేంద్రాల్లో ఒఆర్ఎస్ ప్యాకెట్లు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాల్లో పంపిణీ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలకు తరచూ ఒఆర్ఎస్ ఇవ్వడం ద్వారా వడదెబ్బ నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. ఈ వేసవిలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, వడదెబ్బను తేలికగా తీసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని డీఎంహెచ్ఓ డా. ఏ. అప్పయ్య స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డి 'బంట్రోతు' వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్

**తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసిందే కాంగ్రెస్ పార్టీ అని ఆగ్రహం**
**ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతామన్నా రాద్ధాంతం ఏమిటని ప్రశ్న**
**వెంకయ్యనాయుడు, సీపీ రాధాకృష్ణన్ దక్షిణాదివారు కాదా అని ప్రశ్న**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులపై ఆయన మీడియాతో మాట్లాడుతూ, పునర్విభజన జరిగితే ఇప్పుడు వచ్చిన కేంద్రమంత్రి పదవులు కూడా రాబోవని, బంట్రోతులుగా మారుతారని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అంజయ్య, ఇతర ముఖ్యమంత్రులను కాంగ్రెస్ పార్టీ ఎలా అవమానించిందో అందరికీ తెలుసని అన్నారు. జనాభా ప్రాతిపదికన పెంచితే దక్షిణాదికి నష్టమని ఇన్నాళ్లు అన్నారని, ప్రతి రాష్ట్రంలో కనీసం 50 శాతం సీట్లు పెంచుతుంటే కూడా రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాదికి బీజేపీ కీలక పదవులు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి చెప్పిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి స్పందించారు. ఉపరాష్ట్రపతి పదవులు చేపట్టిన వెంకయ్యనాయుడు, సీపీ రాధాకృష్ణన్ దక్షిణాదివాళ్లు కాదా అని ప్రశ్నించారు. ఎంపీ లక్ష్మణ్ ఉత్తరాదికి వలసపోతారని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ వదిలిపెట్టి కేరళకు రాలేదా అని నిలదీశారు. దక్షిణాది ముఖ్యమంత్రులు ఢిల్లీకి వెళితే రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి పంపించే డబ్బుతోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తోందని విమర్శించారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది నష్టపోతుందనే ఆలోచనతో మోదీ రాష్ట్రాలకు కనీసం 50 శాతం సీట్లు పెంపు ప్రతిపాదన తీసుకువచ్చారని తెలిపారు. కానీ గతంలో ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు కేటాయించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. ఈసారి జనగణనతో పాటు కులగణన చేస్తున్నట్లు చెప్పారు. దీనికి సమయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి అన్నారు.

# అంబేద్కర్ వాదాన్ని ఆదమరుస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

ఉత్సవాలను నిర్వహించొద్దని ఆజ్ఞాపించాయా ఆశించాయా తెలియదు గాని ఆత్మగౌరవం లేని వ్యక్తులందరూ అంబేద్కర్ జయంతికి దూరంగా ఉన్నారన్న విషయం తేటతెల్లమైపోయిందన్నారు. ఒకవైపు గ్రామ గ్రామాన అంబేద్కర్ ఆశయం బలపడుతుండగా అధికార వర్గాలు దానిని అణిచివేయడం కోసం ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో గౌరవప్రదమైన వ్యక్తులు పాల్గొనకుండా కట్టడి చేయడం మూర్ఖపు ఆలోచనలకు దారి తీసిందన్నారు. ప్రజల గుండెల్లోనే కాదు ప్రపంచ దేశాల్లో ప్రతి ఒక్కరు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న భారత రాజ్యాంగం భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజలకు చిన్న చూపుగా కనిపిస్తారేమోగాని ప్రపంచాన్ని జయించిన మహానేతగా కలకాలం వెలుగొందుతూనే ఉంటారన్న సంగతిని దేశ పాలకులు గమనించాల్సి ఉంటుందన్నారు. ప్రఖ్యాత గాంచిన దేశాల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను జపిస్తున్న గొప్ప గొప్ప మహనీయులు భారతదేశానికి అతి గొప్ప సందేశాన్ని పంపిస్తున్నప్పటికిని దేశంలోని రాజ్యాంగ వ్యతిరేక కుట్ర సాధకులు బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గానికి చెందిన సామాజిక మహానేతగా ఉంటున్నందునే అగ్రవర్ణాలన్నీ ఏకమై అహంకారపు పొగడలతో అంబేద్కర్ జయంతిని అవమానపరిచే ప్రయత్నాలు చేశారని తీవ్రంగా మండిపడ్డారు. ఒకడు గౌరవం ఇస్తేనో ఒకడు జయంతి నిర్వహిస్తేనో అంబేద్కర్కు కీర్తి ప్రతిష్టలు వచ్చేవి కాదని 135 సంవత్సరాల పూర్వమే తన కీర్తి ప్రపంచానికి తెలిసిపోయేలా చేసిందని బాల్య స్థితిలో ఉన్నప్పుడే అంబేద్కర్ గురువులకు లెక్కలు చెప్పిన విద్యార్థిగా చరిత్రలు సృష్టించిన మహనీయుడని అలాంటి మహనీయుడిని జ్ఞాపకం చేసుకోవడానికి అర్హత లేని వ్యక్తులు జయంతి ఉత్సవాలు నిర్వహించకపోవడమే మేలన్నారు. దేశవ్యాప్తంగా సగానికి మంది ప్రజాప్రతినిధులు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనకపోవడం చాలా మంచిదైందని అలాంటి ఆత్మగౌరవం లేని వ్యక్తులు భారత రాజ్యాంగ నిర్మాణ కర్త నామాన్ని జపించే ఆస్కారం లేదని వాళ్లు అంబేద్కర్ ఆశయాన్ని స్మరించిన అది దేశానికి మంచిది కాదని సూచించారు. ఒకవైపు దేశాన్ని నామరూపం లేకుండా అంబేద్కర్ నిర్మించిన జాతీయ దిశా నిర్దేశాన్ని కాలరాస్తున్న వ్యక్తులందరూ జయంతి ఉత్సవంలో పాల్గొంటే అది దేశానికే అవమానమని అలాంటి వ్యక్తులు జయంతి ఉత్సవాల్లో పాల్గొనకపోవడం ఒక రకంగా మేలేనని గుర్తు చేశారు. ఎవరైతే అబద్ధాలకు పాల్పడతారో ఎవరైతే మోసాలకు పాల్పడతారో ఎవరైతే కుట్రపూరితమైన ఆలోచనలను మనసులో పెట్టుకొని అంబేద్కర్ను జపిస్తారో వాళ్ళందరూ ఆత్మగౌరవం లేని వ్యక్తులుగా శక్తులుగా అధికారులుగా నాయకులుగా ప్రజాప్రతినిధులుగా వాళ్ల వాళ్ల విలువలను బట్టి అంబేద్కర్ జయంతికి గౌరవాన్ని తెచ్చిపెడుతున్నామని తెగ ప్రచారాలు చేసుకుంటున్నారని అలాంటి వ్యక్తుల వల్ల మాత్రమే అంబేద్కర్ నామం అంబేద్కర్ గౌరవం దూషింపబడుతుందన్న సంగతిని మర్చిపోకూడదన్నారు. నడిరోడ్లపై చిందులేసే సంస్కృతిని పెంపొందిస్తున్న ప్రభుత్వాలు యువతను తాగుబోతులను చేస్తూ వ్యవస్థలను దివాలాపాలు చేస్తూ అధికార కార్యాలయాలను అప్పులపాలు చేస్తూ రాజ్యాంగ విలువలకు తూట్లుపొడవడమే కాకుండా అంబేద్కర్ ఆశయానికి వ్యతిరేక శక్తులుగా తయారవుతున్నారని దేశ ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మనకు అనుకూలమైన ప్రకంపనలు కల్పించబడుతున్నప్పుడు అంబేద్కర్ గొప్పవాడని ప్రచారాలు చేస్తూ ప్రతికూలమైన పరిస్థితులు ఎదురవుతున్నప్పుడు అంబేద్కర్ నామాన్ని దూషించాలనే దుర్బుద్ధి కేవలం స్వార్థపరుల దృష్టిలో మాత్రమే ఉంటుందని వాళ్ల రూపంలో షెడ్యూల్ కులాల వాడని బహుజనులవాడ ని అగ్రవర్ణాల వాడని తేడా అనేది తేడా మాత్రం ఏముందదన్నారు. అంబేద్కర్ జయంతి నిర్వహించబడుతున్న సందర్భాల్లో ఒక్కరోజు మురిపం కోసం అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపరచడం పూలమాలలు వేయడం జేజేలు కొట్టడం గంటలో పని మాత్రమేనని తర్వాత ఎవరి దారి వారిదేనంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీరు స్పష్టంగా తెలుపుతుందన్నారు. నిమిత్తమాత్రపు కార్యక్రమాన్ని నిర్వహించే బదులు కార్యక్రమాలను నిర్వహించకుండా ప్రతి వ్యక్తి వాళ్ళ మనసులో అంబేద్కర్ ఆశయాలను గొప్పగా నిలుపుకొని గర్వంగా నిలబడితే సరిపోతుందని తెలిపారు. ప్రతి వ్యక్తి వాళ్ళు చేసే పనిలో కనపరిచే నిజాయితీ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతికి విలువనిచ్చే గొప్పతనంగా భావించాల్సి ఉంటుందన్నారు. ఆత్మగౌరవం లేనోడు గొంతు చింపుకొని అంబేద్కర్ను జపిస్తే అది అంబేద్కర్ నామానికి అవమానమైన సంగతి మాత్రమేనని తప్పకుండా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనసులో ఒకటి పెట్టుకొని పైకి ఒకటి మాట్లాడడం అదంతా ప్రజలను నమ్మించాలని చూసే దుర్బుద్ధి కలిగిన విశ్వాసం లేని వ్యక్తులు అందరూ సమాజంలో గొప్ప గొప్ప అధికార హోదాల్లో ఉంటున్నారని ఎవడైతే అంబేద్కర్ నామాన్ని దూషిస్తాడో అవమాన పరుస్తాడో వ్యక్తిగత స్వార్థానికి వాడుకుంటాడో అలాంటివాడు సమాజం దృష్టిలో చరిత్ర హీనుడిగా నిలిచిపోయే రోజు తప్పకుండా వస్తుందని కేవలం దినదినం అంబేద్కర్ భావజాలాన్ని దిగజార్చడం కోసం అంబేద్కర్ జయంతి ఉత్సవాల మురిపం ఒక్కరోజైనా అంటూ వాళ్ళ ప్రజలందరూ ప్రశ్నిస్తున్నారు. ప్రతి చిన్న గ్రామంలో అంబేద్కర్ జయంతిని ఎంతో ఉత్సాహంగా ఎంతో ఘనంగా ఎంతో గర్వంగా నిర్వహించుకుంటున్నప్పుడు ప్రభుత్వాల పరిధిలో ఉన్న అధికారిక కార్యక్రమాల్లో అధికార యంత్రాంగం ఎంత ఉత్సాహంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనాల్సి ఉండేదో గమనించకపోవడం అంబేద్కర్ ఆశయంపై గడ్డు కాలాన్ని తయారు చేయడానికి సిద్ధపాటుదారులుగా సిద్ధమవుతున్నారన్నది స్పష్టంగా తెలిపోతుందన్నారు. దేశంలో ప్రధాన వ్యవస్థలన్నీ రాజ్యాంగ నిర్మాత రూపించినప్పుడు అంబేద్కర్ నామాన్ని ఉచ్చరించడానికి అంబేద్కర్ నామాన్ని ఘనపరచడానికి అంబేద్కర్ నామాన్ని చాటి చెప్పడానికి ఎందుకు ముఖం చాటేస్తున్నారో అధికార వర్గాలకు అర్థం కావాలన్నారు. దీన్ని బట్టి చూస్తే దేశంలో జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తే మతోన్మాదులు,తప్పు తోవపడే ఆస్కారం ఉంటుందన్న దురుద్దేశంతో దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అధికారికంగా అంబేద్కర్ జయంతి నిర్వహించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుపడ్డాయన్న సంగతిని కోట్లాదిమంది షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజలు గమనించారన్నారు. ప్రపంచ ప్రఖ్యాతగాంచిన మహనీయుడైన అంబేద్కర్ను ఇంతటి అవమానభారంతో చూడాల్సిన పరిస్థితులు దేశంలో నెలకొల్పబడుతుండడం దేశ కీర్తి ప్రతిష్టలను బజారుకు లాగడమేనని ఒక్కానించి చెప్పారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే కాంగ్రెస్ లక్ష్యం





**హనుమకొండలో ఘనంగా జయంతి వేడుకలు, న్యాయ్ భోజ్, విజ్ఞాన జ్యోతి యాత్ర**

**హన్మకొండ, 14 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా డీసీసీ అధ్యక్షులు మరియు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలు సమాజంలో సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రతిబింబించాయి. ముందుగా డీసీసీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, పబ్లిక్ గార్డెన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారని, ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో కూడా అంబేద్కర్ సిద్ధాంతాలే మార్గదర్శకాలని స్పష్టం చేశారు. అనంతరం హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో "న్యాయ్ భోజ్ -- సహ పంక్తి భోజనం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు, రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించి రాజ్యాంగ రక్షణకు ప్రతిజ్ఞ చేశారు. కుల, మత భేదాలను పక్కన పెట్టి అందరూ ఒకే పంక్తిలో కూర్చుని భోజనం చేయడం ద్వారా సమానత్వ సందేశాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ దేశ సంపద అని, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'న్యాయ్' యాత్ర స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా హనుమకొండలో నిర్వహించిన "విజ్ఞాన జ్యోతి బైక్ యాత్ర" అట్టహాసంగా సాగింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో కేయూసీ జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ యాత్ర అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ యాత్రకు డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మార్గమధ్యంలో కార్యకర్తలు, విద్యార్థులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని "జై భీమ్" నినాదాలతో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి తదితర నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు. మొత్తంగా, అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ పట్ల కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను స్పష్టంగా చాటిచెప్పాయి.

# 70 నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టాం: పొంగులేటి

**విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పొంగులేటి**
**ప్రత్యేక కల్లూరు నియోజకవర్గం ఏర్పాటు డీలిమిటేషన్ పై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య**
**సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలం చెన్నూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మొదటి విడతలో 70 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్లతో ఈ సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కల్లూరును ప్రత్యేక నియోజకవర్గంగా మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన సమీకరణలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని, పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఆర్థిక సవాళ్లు ఎదురైనా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 బోనస్ వంటి పథకాలకు, విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగడ్డలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**అంబేద్కర్ అందరివాడు**
**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హనుమకొండ అంబేద్కర్ రాజు**

**పెద్దమ్మ గడ్డ / జై భీమ్ న్యూస్**

హనుమకొండ నాలుగో డివిజన్ పెద్దమ్మగడ్డలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడిన వేడుకలు ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని రేకెత్తించాయి. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు హనుమకొండ అంబేద్కర్ రాజు నాయకత్వంలో అద్భుతంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు, నాయకులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రాజు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని, ఆయన చేసిన సేవలను విస్తృతంగా ప్రస్తావించారు. అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా భారతదేశానికి సామాజిక న్యాయం తీసుకొచ్చిన మహానుభావుడు. ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథంగా నిలిచింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరివాడని, ఆయన ఆలోచనలు ఏ ఒక్క వర్గానికో పరిమితం కావని అన్నారు. ఆయన లక్ష్యం సమాజంలో ఉన్న అన్ని వర్గాల మధ్య సమానత్వం నెలకొల్పడం. దళితులు, వెనుకబడిన వర్గాలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్క భారతీయుడికి న్యాయం, సమాన అవకాశాలు అందాలని ఆయన ఆశించారు. అంబేద్కర్ జీవితం ఎంతో ప్రేరణాత్మకం. సామాజిక వివక్షను ఎదుర్కొంటూ కూడా ఆయన విద్యను ఆయుధంగా మార్చుకొని ప్రపంచ స్థాయి పండితుడిగా ఎదిగారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించి భారతదేశానికి తిరిగి వచ్చి సమాజ మార్పు కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. అతని ప్రధాన లక్ష్యం "సమానత్వం -- స్వాతంత్ర్యం -- సోదరభావం" అనే మూడు మూల సూత్రాలపై ఆధారపడిన సమాజాన్ని నిర్మించడం. రాజ్యాంగ రూపకర్తగా ఆయన చేసిన కృషి వల్లే నేడు ప్రతి భారతీయుడు తన హక్కులను వినియోగించుకోగలుగుతున్నాడు. విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఆయన సమాన అవకాశాలకు మార్గం సుగమం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. యువత అంబేద్కర్ బాటలో నడవాలని, విద్యను సాధనగా చేసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొత్తానికి, ఈ జయంతి ఉత్సవాలు కేవలం ఒక వేడుకగా కాకుండా అంబేద్కర్ ఆశయాలను గుర్తుచేసే స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిలిచాయి. ఆయన చూపిన మార్గంలో నడిస్తేనే సమానత్వం కలిగిన సమాజాన్ని నిర్మించగలమనే



సందేశాన్ని ఈ వేడుకలు బలంగా తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు అంబేద్కర్





**రాజ్యాంగ పరిరక్షణ దేశ పౌరులందరిదీ**
**పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**

**ఆత్మకూర్ / జై భీమ్ న్యూస్ :**

భారత రాజ్యాంగ నిర్మాత సకలజనుల సౌభ్రాతృత్వం కోరిన మహనీయుడు ప్రపంచంలోని చదువుల తల్లి సరస్వతి సుపుత్రుడు గా భారతదేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సీఐ ఆర్.సంతోష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు,స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ తన జీవితాన్ని ధారపోసి మానవాళికి సర్వ హక్కులు అందించి అనగారిన వర్గాలకు అండగా నిలిచిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ, మండలిలో తీర్మానం చేసి చట్టబద్ధత కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి పంపిస్తే బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీసీలు హక్కులు పొందకుండా బీజేపీ అడ్డుపడుతుందని మండిపడ్డారు. అంబేద్కర్ దేశ ప్రజాస్వామ్య పాలన కోసం అందించిన రాజ్యాంగం, బిజెపి కేంద్ర ప్రభుత్వ నియంత పాలనలో బంది కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులుగా అందరిదని మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బయ్య కుమార్ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బరుపట్ల కిరీటి,పరికరాల వాసు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, దళిత సంఘ ముఖ్య నాయకుడు మహేందర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు జేపాల్, ఓబిసి నియోజకవర్గ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఎరుగొండ రవీందర్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు కాడబోయిన రవి, రాజకుమార్, కాంగ్రెస్ నాయకులు రేవూరి జలంధర్ రెడ్డి, అలువాల రవి పవిత్ర దళిత సంఘాల ముఖ్య నాయకులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పలువేల్పుల గ్రామంలో ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు





**రాజ్యాంగ నిర్మాతను ఘనంగా కొనియాడిన గ్రామస్తులు**

**పల్లె వేల్పుల / జై భీమ్ న్యూస్ :**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పలువెల్పుల గ్రామంలోని జై భీమ్ యూత్ ఆర్గనైజర్ అలువాల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ డాక్టర్ పుల్ల శ్రీనివాస్, అలాగే కాంటెస్ట్ కార్పొరేటర్ డాక్టర్ దేవరకొండ ఐలేశ్వర్ . అలాగే యువత పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించి తాను చేసినటువంటి సేవలను త్యాగాన్ని తెలియజేసినారు, గ్రామ గ్రామాన విస్తరిస్తున్న అంబేద్కర్ సంఘాలు.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ,డాక్టర్ దేవరకొండ ఐలేశ్వర్ లు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు.దళితులపై ఉన్న వివక్షను నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఇతరులు ఎదుర్కోకూడదనే సంకల్పంతో అణగారిన వర్గాలకు అండగా నిలిచారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత అని కొనియాడారు. యువతకు అంబేద్కర్ మార్గములో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా,సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ రోజును (భీమ్ జయంతి అని కూడా పిలుస్తారు) దేశవ్యాప్తంగా సెలవుదినంగా పాటిస్తారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు.రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇవాళ పలువెల్పుల గ్రామం సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడశీ నాకు ఎంత గానో సంతోషం అనిపించింది అని అన్నారుఅలాగే .విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని,ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజాపాలన విధానం అని ఈ చరిత్రను సమాజం మరిచిపోతుందని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు యువత ముందుకు రావాలని, అంబేద్కర్ చూపిన మార్గంలో సామాజిక న్యాయం సాధించాలని జై భీమ్ యూత్ కి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు రామంచ రమేష్,అలువాల ప్రశాంత్,మేకల రణధీర్,అలువాల అభినవ్, అలువాల శివ,అలువాల శ్రావణ్ కుమార్,సుమంత్, రక్షిత్,నిరంజన్, రాఘవ,కార్తీక్,యశ్వంత్, అద్భుతరావు, సాయిదీప్,అనిల్, సతీష్,అవినాష్,అఖిల్, మహేష్,రాజ్కుమార్,ఆదిత్యరాజ్,శ్రీకాంత్,వంశీ,శ్రీకాంత్ , పసునూరి దేవేందర్,గ్రామ పెద్దలలు అలువాల రాజకొమురయ్య, అడ్వకేట్ శ్రీనివాస్,కరుణాకర్, శ్రీధర్,బాబు,చిరంజీవి,చుక్క ప్రశాంత్,లు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడు మన అంబేద్కరుడు

**కత్తెరపల్లి దామోదర్ కేయూ జేఏసీ చైర్మన్**





**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

జి డబ్ల్యూ ఎం సి వరంగల్ 17వ డివిజన్ పరిధి గాడేపల్లిలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని జాతీయ అవార్డు గ్రహీత పసునూరి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉద్యమ నేత కేయూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్, పుష్పాలంకరణ చేసిన అనంతరం దామోదర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరుపేద కుటుంబంలో జన్మించి కడు దరిద్రాన్ని అనుభవించి తను గొప్ప మేధాశక్తితో యావత్తు భారత దేశానికి కావలసిన రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడడం జరిగింది. బడుగు బలహీన వర్గాలుగా మనందరం ఆయన ఆశయాన్ని సాధించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కడిదల రాజు, జాతీయ అవార్డు గ్రహీత పసునూరి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్ట మేకల భరత్, శ్రవణ్ కుమార్, భరత్, బిఆర్ఎస్ నాయకులు పసునూరి సూరయ్య, వంశీ ప్రశాంత్ రింకు,గోపి బన్నీ,పండు ఇతరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది అనంతరం పండ్ల పంపిణీ కూడా చేయడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయాలతో ముందుకు - సంచు రజిని కుమార్ ఎంఆర్పిఎస్ నాయకులు



**పెద్దమ్మ గడ్డ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండ పెద్దమ్మ గడ్డ నాలుగో డివిజన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఎమ్మార్పీఎస్ నాయకుడు రజిని కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, పెద్దలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు నాయకులు అంబేద్కర్ గొప్పతనాన్ని విశదీకరించారు. ఆయన కేవలం ఒక మహానేత మాత్రమే కాదు, సమాజంలో అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా నిలిచిన మహామేధావి అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించి భారతదేశానికి అందించిన గొప్ప చరిత్ర ఆయనదే అని కొనియాడారు. అంబేద్కర్ ప్రతి ఒక్క వర్గం గురించి ఆలోచించిన నాయకుడు. కులం, మతం, వర్గం అనే తేడా లేకుండా అందరికీ సమాన హక్కులు రావాలని ఆయన కాంక్షించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి జీవితాంతం పోరాడారు. విద్యను ఆయుధంగా మార్చుకొని ప్రతి వ్యక్తి తన స్థాయిని పెంచుకోవాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. అంతేకాకుండా, మహిళల హక్కుల పరిరక్షణలో కూడా అంబేద్కర్ పాత్ర విశేషమైంది. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలనే ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన చూపిన బాటలో నడిస్తేనే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సతిరం నవీన్ మాట్లాడుతూ యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సంకల్పించారు. సమాజంలో విద్యా ప్రాముఖ్యతను పెంపొందిస్తూ, సమానత్వాన్ని కాపాడే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొత్తానికి, ఈ జయంతి ఉత్సవాలు అంబేద్కర్ స్ఫూర్తిని మరింత బలపరిచే విధంగా విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఈ వేడుకలు స్పష్టం చేశాయి.

# అంబేద్కర్ అందరివాడు

**ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్, పాస్ రాష్ట్ర అధ్యక్షులు**

**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**




అంబేద్కర్ ను ఏ ఒక్క కులానికో, ఒక మతానికో అంటుకట్టవద్దోని,అంబేద్కర్ అందరివాడని పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. అంబేద్కర్ 136వ జయంతిని పురస్కరించుకొని పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం మాట్లాడుతూ ఈ దేశ రాజ్యాంగం అందరిదైనప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రం కొందరువాడు ఎలా అవుతాడని, ఆయన అందించిన ఫలాలు సబ్బండ వర్గాలకు ఏదో రూపంలో అందుతున్నాయని ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలే ఆశయ సాధన సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడురి శాస్త్రి, రాష్ట్ర పాస్ నాయకులు ఆచార్య బి సురేష్ లాల్, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య తిరుమలి,మెరుగు బాబు యాదవ్, జిల్లా నాయకులు డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ వంగాల సుధాకర్, తాళ్లపల్లి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అంబేద్కర్ అందరివాడు

**ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్, పాస్ రాష్ట్ర అధ్యక్షులు**




**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

అంబేద్కర్ ను ఏ ఒక్క కులానికో, ఒక మతానికో అంటుకట్టవద్దని, అంబేద్కర్ అందరివాడని పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. అంబేద్కర్ 136వ జయంతిని పురస్కరించుకొని పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం మాట్లాడుతూ ఈ దేశ రాజ్యాంగం అందరిదైనప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రం కొందరువాడు ఎలా అవుతాడని, ఆయన అందించిన ఫలాలు సబ్బండ వర్గాలకు ఏదో రూపంలో అందుతున్నాయని ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలే ఆశయ సాధన సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడురి శాస్త్రి, రాష్ట్ర పాస్ నాయకులు ఆచార్య బి సురేష్ లాల్, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య తిరుమలి,మెరుగు బాబు యాదవ్, జిల్లా నాయకులు డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ వంగాల సుధాకర్, తాళ్లపల్లి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడు మన అంబేద్కరుడు

**కత్తెరపల్లి దామోదర్ కేయూ జేఏసీ చైర్మన్**





**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**


జి డబ్ల్యూ ఎం సి వరంగల్ 17వ డివిజన్ పరిధి గాడేపల్లిలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని జాతీయ అవార్డు గ్రహీత పసునూరి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉద్యమ నేత కేయూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్, పుష్పాలంకరణ చేసిన అనంతరం దామోదర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరుపేద కుటుంబంలో జన్మించి కడు దరిద్రాన్ని అనుభవించి తను గొప్ప మేధాశక్తితో యావత్తు భారత దేశానికి కావలసిన రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడడం జరిగింది. బడుగు బలహీన వర్గాలుగా మనందరం ఆయన ఆశయాన్ని సాధించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కడిదల రాజు, జాతీయ అవార్డు గ్రహీత పసునూరి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్ట మేకల భరత్, శ్రవణ్ కుమార్, భరత్, బిఆర్ఎస్ నాయకులు పసునూరి సూరయ్య, వంశీ ప్రశాంత్ రింకు,గోపి బన్నీ,పండు ఇతరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది అనంతరం పండ్ల పంపిణీ కూడా చేయడం జరిగింది.

# కులాంతరాలు లేని సమాజం నిర్మాణం లక్ష్యం

**కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**

**హన్మకొండ, 14 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ, కులాంతరాలు లేని సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి, వర్ధంతుల సందర్భంగా సామాజిక చైతన్య సైకిల్ యాత్రలు నిర్వహించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా సుమారు 2500 సర్వే బృందాలను ఏర్పాటు చేసి, 129 రకాల కుల వివక్ష రూపాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టి వర్గాల సమస్యల పరిష్కారానికి పున్నయ్య కమిషన్ వంటి చర్యలు తీసుకున్నప్పటికీ, ఇప్పటికీ గ్రామ స్థాయిలో వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకుని ప్రతి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని, అలాగే ఏప్రిల్ నెలను మహనీయుల జయంతి నెలగా నిర్వహిస్తూ వారి ఆశయాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు మంద మల్లేశం, బోట్ల కుమారస్వామి, ఇస్లావత్ రవీందర్, సతీష్, మారుతి, రమేష్, సారంగపాణి, పాపయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# మోడీ మతోన్మాద ఫాసిజం దేశానికి ప్రమాదకరం







**ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ జార్జి రెడ్డి**

**టి.పి.టి.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్**

**కె.యు.లో కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతిని స్మరిస్తూ "మార్నింగ్ వాక్"మొదటి గేటు ముందు ఘనంగా నివాళులు**

**కాకతీయ యూనివర్సిటీ జై / భీమ్ న్యూస్ :**

భారతదేశంలో జరిగే లౌకిక, ప్రజాస్వామిక, ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచిగా కామ్రేడ్ జార్జి రెడ్డి నిలిచాడని, జార్జి స్ఫూర్తితో శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం నేటి విద్యార్థి, యువత సంఘటితంగా పోరాడాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పి.టి.ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ప్రస్తుత, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇండియన్ ఐన్ స్టీన్, హైదరాబాద్ చేగువేరా, ఉస్మానియా అరుణతార, పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జి రెడ్డి 54 వ వర్ధంతిని స్మరిస్తూ కె.యు. రెండవ గేటు నుండి మార్నింగ్ వాక్ కార్యక్రమం కొనసాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు జార్జ్ రెడ్డి అమర్ రహే,జీనా హైతో మర్ నా సిఖో- కదం కదం ఫర్ లడ్ నా సిఖో అంటూ జార్జ్ అమరత్వాన్ని స్మరిస్తూ కదం తొక్కారు. అనంతరం కె.యు. మొదటి ముందు జార్జి రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి, సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభకు ముఖ్య వక్తలుగా తెలంగాణ ప్రగతిశీల ఉపాధ్యాయ సంఘం (టి.పి.టి.ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, పి.డి.ఎస్.యు. పూర్వ విద్యార్థి రాష్ట్ర నాయకులు నున్న అప్పారావు, ఎం.డి నభీ (అడ్వకేట్), రాచర్ల బాలరాజు, పి.డి.ఎస్.యు. జాతీయ అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి, పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి లు హాజరై మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రశ్నించే వారిని అర్బన్ నక్సల్స్ గా, మత ఉన్మాదులను దేశ భక్తులుగా చిత్రీకరించి మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తున్నదని, ఇది దేశ ప్రజల ఐక్యతకు, దేశ లౌకిక వ్యవస్థకు, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తికి పెను ప్రమాదకరంగా మారుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మోడీ మతోన్మాదానికి, డోనాల్డ్ ట్రంప్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. నేటి విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని ప్రగతిశీల భావజాల వ్యాప్తికై కృషి చేయాలన్నారు. దేశంలోని పేదలందరికీ ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం సంఘటితమై విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. పూర్వ విద్యార్థులు ప్రశాంత్, రంజిత్, విష్ణు లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా విప్లవ విద్యార్థి సంఘాల (పి.డి.ఎస్.యు) నేతలు బి. నరసింహారావు, రాచకొండ రంజిత్ కుమార్, గుర్రం అజయ్, మర్రి మహేష్, బోయినపల్లి అజయ్,బి.వంశీ, అర్జున్, వి.కావ్య, పి.అనూష, దండు వినయ్, సంగీత, శివ, ఆదర్శ్ ,బీక్షిత్, అనిల్ రాంబాబు, పవన్, సాయి, గణేష్, హర్షిత, చందన, నందు, సిద్ధార్థ్, సద్దాం,చందు, అక్షర, తదితరులు పాల్గొన్నారు.

# విద్య ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య






**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

అంబేద్కర్ ఆశయాల సాధనతోనే సమాజంలో నిజమైన సమానత్వం సాధ్యమని, మహిళల ఆర్థిక సాధికారత దేశ అభివృద్ధికి మూలస్తంభమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. లష్కర్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ వార్షికోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 10వ తరగతి ప్రతిభావంతులైన విద్యార్థులకు, సామాజిక వేత్తలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.., బాలికలు విద్యతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందని, మహిళ బలపడితేనే కుటుంబం, సమాజం, దేశం బలపడుతుందని స్పష్టం చేశారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సమర్థంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్న ఎంపీ డా.కడియం కావ్య సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను దేశానికి అందించిన మహనీయుడని కొనియాడారు. ఒకప్పుడు మాత్రమే ఉన్న అంబేద్కర్ విగ్రహాలు నేడు దేశవ్యాప్తంగా గౌరవ స్థానం పొందడం ఆయన ఆలోచనల ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. దేశంలో మనువాద భావజాలాన్ని ప్రోత్సహిస్తూ సామాజిక విభజనకు దారి తీస్తోందని ఆరోపించారు. ఎస్సీ వర్గాల హక్కులను పరిమితం చేసే చర్యలు తీసుకుంటూ, మత స్వేచ్ఛపై కూడా ఆంక్షలు విధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎస్సీలు మత మార్పిడి చేసుకుంటే హక్కులను కుదించే విధానాలు అమలు చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. కేంద్ర బీజేపీ మళ్లీ ఎస్సీలను వెలివాడలకు నెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లులపై స్పష్టత లేకుండా కేంద్రం వ్యవహరిస్తోందని, మహిళల హక్కుల విషయంలో గందరగోళం సృష్టిస్తోందని విమర్శించారు. ట్రాన్స్‌జెండర్ హక్కుల విషయంలో కూడా వివక్షత చూపుతూ, వ్యక్తిగత గుర్తింపును అంగీకరించని విధానాలను తీసుకువస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కూడా పరిమితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, సమాజ సేవా భావనను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్య ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

ప్రతి వాహనదారుడు తన వ్యక్తి గత బాధ్యతగా గుర్తించి బాధ్యతా యుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటి స్తూ వాహనాలు నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగం రెండవ రోజైన నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంతి ఐపిఎస్ కె. ఆర్. నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక యువత చేత ప్రమాణం చేయించారు.ప్రతి ఒక్కరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, యువత వేగం వాహనాలు నడపటం తో పాటు మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు యువతకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య తీవ్రస్థాయిలో ఉందని, రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య, ప్రస్తుతం జరిగిన హత్యల సంఖ్య కన్న తొమ్మిది రెట్లు అధికమని. ముఖ్యంగా ఈ రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ఎంతో భవిష్యత్తు వున్న యువత మరణిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం యువత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడపతామేనని, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, " నో హెల్మెట్ నో ఎంట్రీ " నినాదంతో పాటు రోడ్డు నివారణకై చేపట్టాల్సిన చర్యలు గ్రామాల్లో గ్రామస్తులు తీర్మానాలు చేసుకోవడతో పాటు వరంగల్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 451గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా తమ గమ్యస్థాలకు చేరుకోవాలని సీపీ తెలిపారు. అంతకు ముందు పోలీస్ కమిషనర్తో పాటు, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్, హన్మకొండ ఏసీపీ లు సత్యనారాయణ, నర్సింహారావు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, హన్మకొండ, సుబేదారి, కేయుసి ఇన్స్ స్పెక్టర్లు శివకుమార్, రంజిత్ కుమార్, రవికుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

**డా. సయ్యద్ వలి ఉల్లాహ్ ఖాద్రి ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది**

**ఎల్ బీ నగర్ / జై భీమ్ న్యూస్ :**

రాజ్యాంగ పరిరక్షణే డా. బి.ఆర్. అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది డా. సయ్యద్ వలి ఉల్లాహ్ ఖాద్రి పేర్కొన్నారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని ఎల్‌బీ నగర్ సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 136వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి, ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలతో రూపొందిన రాజ్యాంగాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం మరియు ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం ద్వారా బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని తీవ్రంగా ఖండించారు. ప్రజల హక్కులను కించపరుస్తూ, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీసే విధానాలను అమలు చేస్తున్న ప్రస్తుత పాలకులు దేశాన్ని ప్రమాదకర దిశలో నడిపిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, మైనారిటీ హక్కులపై జరుగుతున్న దాడులు అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధమని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు యువత ముందుకు రావాలని, అంబేద్కర్ చూపిన మార్గంలో సామాజిక న్యాయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా సుదీర్, నాయకులు జగదీష్, నవీన్, మతీన్ కాకా, ఎం.డి. గాని, యాకూబ్ పాషా (ఎలక్ట్రిషియన్), ఎం.డి. వజీద్, ఎం.డి. ముస్తాక్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ పాదయాత్రలపై ప్రజల్లో విశ్వాసం లేదు

**కాంగ్రెస్ నాయకుడు కుంభం శివపటేల్ తీవ్ర విమర్శలు**

**హన్మకొండ, 14 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



బీఆర్ఎస్ పార్టీ మరియు ఆ పార్టీ ప్రముఖ నాయకుడు కేటీఆర్‌పై 14వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కుంభం శివపటేల్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేటీఆర్ చేపట్టే పాదయాత్రలు గానీ, ఇతర రాజకీయ యాత్రలు గానీ ప్రజల్లో ఎలాంటి ప్రభావం చూపవని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పాదయాత్రలు కాదు, పొర్లు దండాల యాత్రలు పెట్టినా కేటీఆర్‌ను తెలంగాణ ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదు" అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ పేరును టీఆర్ఎస్‌గా మార్చినా, రాజకీయ పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాదని, ప్రజలు ఇప్పటికే ఆ పార్టీకి 'వీఆర్ఎస్' ఇచ్చేశారని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణ అమరులు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించిన ఆయన, బీఆర్ఎస్ నాయకత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. "కల్వకుంట్ల కుటుంబం అంటేనే కుట్రల కుటుంబం" అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. అదే విధంగా కేటీఆర్ గతంలో ప్రజలను మాత్రమే కాకుండా సొంత పార్టీ నాయకులను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రస్తుతం ప్రజలతో మమేకం కావాలని ప్రయత్నిస్తున్నా, అది ఆలస్యమైందని, ప్రజలు ఇకపై ఆయనపై విశ్వాసం ఉంచే పరిస్థితి లేదన్నారు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఆయన ప్రశంసిస్తూ, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. "ఆకాశంపై ఉమ్మేస్తే అది తిరిగి తమపై పడినట్లే, కేటీఆర్ చేసే విమర్శలు చివరకు ఆయనకే ఇబ్బందులు కలిగిస్తాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా అసంబద్ధ రాజకీయాలు మానుకుని, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని కేటీఆర్‌కు కుంభం శివపటేల్ సూచించారు. లేకపోతే ప్రజల నుండి మరింత వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళి: డా. సయ్యద్ వలి ఉల్లాహ్ ఖాద్రి



**వరంగల్, 14 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

భారత రాజ్యాంగ పరిరక్షణే మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది డా. సయ్యద్ వలి ఉల్లాహ్ ఖాద్రి పేర్కొన్నారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని ఎల్‌బీ నగర్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో డా. ఖాద్రి మాట్లాడుతూ, అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి, ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలపై నిర్మితమైన రాజ్యాంగాన్ని నేడు బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మరియు ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం ద్వారా రాజ్యాంగ విలువలను దెబ్బతీసే చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజల హక్కులను హరించే విధానాలు, రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను తగ్గించే చర్యలు దేశాన్ని ప్రమాదకర దిశలో నడిపిస్తున్నాయని విమర్శించారు. విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, మైనారిటీ హక్కులపై జరుగుతున్న దాడులు అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధమని పేర్కొంటూ, రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా సుదీర్‌తో పాటు నాయకులు జగదీష్, నవీన్, మతీన్ కాకా, ఎం.డి. గాని, యాకూబ్ పాషా, ఎం.డి. వజీద్, ఎం.డి. ముస్తాక్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత.. ప్రజలకు మంత్రి సీతక్క కీలక సూచనలు

**ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం బయటకు రావొద్దని సూచన**
**మధ్యాహ్నం 11 నుంచి 3 గంటల వరకు బయటకు రావొద్దని సూచన**
**ఉపాధి హామీ కార్మికులు జాగ్రత్తలు పాటించాలన్న సీతక్క**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ వ్యాప్తంగా ఎండలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ప్రజలకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని, కాబట్టి ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 11 గంటల నుంచి 3 గంటల వరకు బయటకు రావొద్దని సూచించారు. సాధ్యమైనంత వరకు పనులను ఉదయం 6 నుంచి 11 గంటల వరకు పూర్తి చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం సమయంలో ఇంటివద్ద ఉండటం మంచిదని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే తలకు టోపీ లేదా తలపాగా పెట్టుకోవాలని, శరీరాన్ని ఎండ నుంచి రక్షించుకోవాలని సూచించారు. జాగ్రత్తలు పాటించాలని లేదంటే వడదెబ్బ బారిన పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ చలివేంద్రాలను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించామని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు మంత్రి సీతక్క సూచనలు చేశారు. వేసవి కాలంలో పనులు జరుగుతున్నందున కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తలపాగా ధరించడం, సమీపంలోనే తాగునీరు ఉంచుకోవడం చేయాలని అన్నారు. పని స్థలాల్లో మంచినీటి సదుపాయం తప్పనిసరి అని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. మీ ఆరోగ్యం మీకే కాదు, ప్రభుత్వానికి కూడా ముఖ్యమే అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకుని పనిచేయాలని అన్నారు.

## "సామాజిక అసమానతలను రూపుమాపే శక్తివంతమైన ఆయుధం-విద్య"



**వడ్డేపల్లి / జై భీమ్ న్యూస్ :**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం మాట్లాడుతూ, డా. బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త, స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రి. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, దళితులు మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. అతను నిరుపేద కుటుంబంలో పుట్టినా, అపార మేధస్సుతో ఉన్నత విద్యనభ్యసించి, భారత రాజ్యాంగ రచనా కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించి, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యతనిస్తూ, అణగారిన వర్గాల సంక్షేమానికి రాజ్యాంగంలో చట్టబద్ధమైన రక్షణ కల్పించారు. "చదువుకోవాలి, పోరాడాలి, వ్యవస్థీకరించాలి" అని ఆయన పిలుపునిచ్చారని పేర్కొన్నారు. కావున మనమందరం డా. బి.ఆర్. అంబేద్కర్ ను ఆదర్శనంగా తీసుకోవాలి తెలుపుతూ సామాజిక అసమానతలను రూపుమాపే శక్తివంతమైన ఆయుధం విద్య అని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు అక్కడ మీకు కోఆర్డినేటర్ డాక్టర్ ఎం అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఈ కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, వివిధ విభాగాధిపతులు ఎస్ మధు డా. రామకృష్ణారెడ్డి డా.శ్రీనివాస్, డా . సునీత, డా. రేణుక, డా. పద్మ, డా. సామ్యూల్ ప్రవీణ్, పి డి సుజాత డా మాధవి అధ్యాపకులు డా. ఆర్ లక్ష్మీకాంతం, డా. బి సునీత, డా. సుభాషిణి, జ్యోతిర్మయి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గారి ఆశయ సాధనకై ఉద్యమించాలి

**యం.సి.పి.ఐ.(యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డీ హంస రెడ్డి**

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**





భారత రాజ్యాంగనిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యం సి పి ఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ బృందం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ,రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న భారత పాలకవర్గాలు పీడిత ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసాయని ఆందోళన వ్యక్తం చేశారు .డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పీడిత బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేపట్టాలన్నారు .దేశంలోని మానవాదులు ఈరోజు భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజా హక్కులకు భంగం వాటి లేదా ప్రవర్తిస్తున్నారన్నారు.బడుగు బలహీన వర్గాలపై కొనసాగుతున్న అన్యాయాలు, వివక్షత, ఆర్థిక అసమానతలను నిర్మూలించేందుకు సమిష్టి పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు మాదం తిరుపతి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, మాస్ సావిత్రి, గడ్డం నాగార్జున, మాలోతు రాజేష్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు ఓధయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డా. బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం కార్యాలయ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కు నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీ లు సురేష్ కుమార్, శ్రీనివాస్ ఎసిపిలు డేవిడ్ రాజ్, జాన్ నరసింహులు, అంతయ్య, సురేంద్ర తో పాటు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కులాంతరలు లేని సమాజాన్ని నిర్మించాలి కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్




**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండ జిల్లా కేంద్రం లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మంద సంపత (కె.వి.పి.ఎస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వర్ధంతుల సందర్భంగా సామాజిక చైతన్య సైకిల్ యాత్రలు చేపట్టిన 2500సర్వే బృందాలు ఏర్పాటు చేసి 129 రకాల వివక్షత రూపాలను వెలికి తీసి ప్రభుత్వ నికి నివేదికనుసమర్పించడం జరగింది ఎస్సీ, ఎస్టీ పున్నయ్య కమీషన్ సాధించడం అయినా కూడా ఇప్పటికీ ప్రతీ గ్రామంలో ఏదో రకమైన వివక్షతల్కొనసాగుతునే ఉన్నాయి ప్రభుత్వలు తగుచర్యలుతిసుకోవాలాలని అలాగే ప్రతీ గ్రామంలో పౌరహక్కుల దినాన్ని నిర్వహించాలని ఏప్రిల్ మాసాన్ని మహనీయుల జయంతి గా నిర్వహించాలని వారి ఆశయ సాధన కోసం గ్రామ గ్రామాన జీవిత చరిత్ర ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమామూలో ( కెవిపిఎస్) జిల్లా నాయకులు మంద మల్లేశం, బోట్ల కుమార స్వామి,ఇస్లావత్ రవీందర్, సతీష్, మారుతీ, రమేష్, సారంగాపాణి, పాపయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136 జయంతి



**సూర్యాపేట్ / జై భీమ్ న్యూస్ :**

ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ బొమ్మ దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాత ఏడవ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్ మూడో వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు ముత్యాల కిషన్ విశ్వ స్వరూప్ కలసి నిర్వహించడం జరిగింది మాదిగ యూత్ ఫోర్సు రాష్ట్ర అధ్యక్షుడు పడిదల ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు సాధనంగా హక్కులకు అనుగుణంగా సామాజిక వర్గ జాతులన్నీ ఎదగాలని అందరూ ముందుకు సాగాలని ఆయన అన్నారు ప్రతి పాఠశాలలో ప్రతి జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీల్లో అంబేద్కర్ పుస్తకాలను ఏర్పాటు చేపించి ఉపాధ్యాయుల తోటి బోధింప చెయ్యాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పడిదల ఈదయ్య కమల్ శ్రీను దుర్గ ప్రసాద్ ఈశ్వర్ వెంకన్న రమేష్ మల్లేష్ జాన్ అన్న పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే కాంగ్రెస్ లక్ష్యం

**డిసిసి అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**





**హన్మకొండ / జై భీమ్ న్యూస్ :**

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా డిసిసి అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. ముందుగా డి సి సి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, అనంతరం పబ్లిక్ గార్డెన్‌కు చేరుకుని అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని అణగారిన వర్గాల గొంతుక అంబేద్కర్ అని, ఆయన చూపిన బాటలో నడవడమే మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంలోనూ అంబేద్కర్ సిద్ధాంతాలను అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహా రెడ్డి , వివిధ కుల సంఘాల పెద్దలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కె యు లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు





**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అందరివాడు అంబేద్కర్" అని పేర్కొన్నారు. అంబేద్కర్ గొప్ప ఆలోచనాపరుడు, మార్గదర్శి, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడుతూ, భారత జాతీయ సంస్థల నిర్మాణంలో ఆయన ఆలోచనలకు కీలక స్థానం ఉందన్నారు. సమాజానికి ఆయన చేసిన నిస్వార్థ సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని కృతజ్ఞతాభావం తో ఉండాలని, స్వార్థాన్ని విడనాడాలని సూచించారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఉత్తమ విద్యాసంస్థగా నిలుస్తుందని, ఇక్కడ విద్యార్థులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని, జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ అధ్యయన కేంద్రాన్ని బలోపేతం చేయడానికి నిధులను పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటీ ఆచార్యులు ఆచార్య ఆనంద కిషోర్ కోలా "సోషల్ జస్టిస్ అండ్ ఈక్వాలిటీ ది విజన్ ఆఫ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్" అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక మార్పును సృష్టించి ఇతరులను ప్రేరేపించే నాయకుడు అని అభివర్ణించారు. వివక్షలను ఎదుర్కొన్నప్పటికీ ప్రతి పరిస్థితిని సానుకూలంగా స్వీకరించి విజయాన్ని సాధించిన మహనీయుడని తెలిపారు. పీడిత, నిరుత్సాహిత, అణచివేయబడిన వర్గాల కోసం అంబేద్కర్ నిరంతరం పోరాడారని, అవమానాలు మరియు అసమానతలను విద్య ద్వారానే తొలగించవచ్చని ఆయన విశ్వసించారని పేర్కొన్నారు. విదేశీ విద్యను అభ్యసించినప్పటికీ దేశ అభ్యున్నతి కోసం స్వదేశానికి తిరిగి వచ్చారని తెలిపారు. ఆయన భారతదేశానికి దిక్సూచి లాంటివారని, తన శక్తి, సామర్థ్యాలతో దేశ దిశ, దశలను మార్చారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, పరిశోధకులు కొత్త అంశాలపై పరిశోధనలు చేయాలని సూచించారు. ప్రతి పనిలో పరిపూర్ణత ఉండాలని, చట్టం ముందు అందరూ సమానమని చెప్పారు. సమాజానికి సేవ చేయడం ప్రతి మేధావి బాధ్యత అని తెలిపారు. బలహీన వర్గాల బలోపేతానికి విద్యే ప్రధాన మార్గమని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడని, నేటి స్వేచ్ఛ ఆయన కృషి ఫలితమని పేర్కొన్నారు. ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి అంబేద్కర్ గొప్ప దేశభక్తుడని, ఆయన ఆశయాలను యువత కొనసాగించాలని అన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ ఎ. రాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఎస్సీ /ఎస్టీ సెల్ సమర్థవంతంగా పనిచేస్తూ విద్యార్థులు, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతోందని తెలిపారు. ఎస్సీ / ఎస్టీ ఉద్యోగ సంఘ కార్యదర్శి డాక్టర్ పుల్ల శ్రీనివాస్ మహనీయుల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సంఘ అధ్యక్షులు ఆచార్య ఈసం నారాయణ మహానుభావులను గౌరవించాలని, నిధులను సమర్థంగా వినియోగించాలన్నారు. పాలక మండలి సభ్యులు ఆచార్య సురేష్ లాల్ అంబేద్కర్ గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త అని, ద్వేషానికి స్థానం లేదని అన్నారు. కే. అనితా రెడ్డి ప్రతి మనిషిని గౌరవించాల్సిన అవసరం ఉందని, స్వాభిమానానికి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. డాక్టర్ సుదర్శన్ పరిశోధనలో వైవిధ్యం, అంతరశాఖ దృష్టికోణం అవసరమని అన్నారు. డాక్టర్ రమ యువత మనసును అభివృద్ధి చేసుకోవాలని, మంచి ఆలోచనలు పెంపొందించుకోవాలని సూచించారు. డాక్టర్ చిర్రా రాజు అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 2025 నుండి ఏప్రిల్ 2026 మధ్య పీహెచ్‌డీ సాధించిన విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. డాక్టర్ కర్రే సదాశివ కీలక ఉపన్యాసకర్త బయో డేటా ను సభ ముందు ఉంచారు. కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు ఆడిటోరియం ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ మరియు ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన మహానుభావుడు





**అన్ని కులాలు, మతాలు, వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ కృషి చేశారు.**
**కేంద్ర బీజేపీ అంబేద్కర్‌ను ఒక వర్గానికి పరిమితం చేసే కుట్రలు చేస్తోంది**
**పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న మహిళా బిల్లుపై కేంద్రం పారదర్శకత పాటించడం లేదు**
**మతాలు, కులాల పేరుతో ప్రజలను విభజించి పాలించాలని కేంద్రం ప్రయత్నిస్తుంది.**
**అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది**
**"మానవత్వమే మన మతం" అనే భావంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి**
**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ...., డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన మహానుభావుడని పేర్కొన్నారు. దేశంలోని అన్ని కులాలు, మతాలు, వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన కృషి చేశారని తెలిపారు. అయితే కేంద్ర బీజేపీ అంబేద్కర్‌ను ఒక వర్గానికి పరిమితం చేసే ప్రయత్నం చేస్తుందని ఎంపీ విమర్శించారు. ఇటువంటి చర్యలు సమాజంలో విభజనకు దారితీస్తాయని హెచ్చరించారు. రానున్న 16, 17, 18 తేదీల్లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించడం లేదని ఎంపీ డా.కడియం కావ్య ఆరోపించారు. బిల్లులోని అంశాలపై ఎంపీలకు పూర్తి సమాచారం ఇవ్వకుండా ముందుకు సాగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతాలు, కులాల పేరుతో ప్రజలను విభజించి పాలించాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధానం డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధమని అన్నారు. అంబేద్కర్ వారసులుగా ఆయన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని ఎంపీ పిలుపునిచ్చారు. ఎలాంటి కుట్రలు జరిగినా వాటిని నమ్మకుండా "మానవత్వమే మన మతం" అనే భావంతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.కడియం కావ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ డా.కడియం కావ్య పిలుపునిచ్చారు.

# పలువేల్పుల గ్రామంలో ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాజ్యాంగ నిర్మాతను ఘనంగా కొనియాడిన గ్రామస్తులు**

**పల్లె వేల్పుల / జై భీమ్ న్యూస్ :**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పలువెల్పుల గ్రామంలోని జై భీమ్ యూత్ ఆర్గనైజర్ అలువాల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ డాక్టర్ పుల్ల శ్రీనివాస్, అలాగే కాంటెస్ట్ కార్పొరేటర్ డాక్టర్ దేవరకొండ ఐలేశ్వర్ . అలాగే యువత పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించి తాను చేసినటువంటి సేవలను త్యాగాన్ని తెలియజేసినారు, గ్రామ గ్రామాన విస్తరిస్తున్న అంబేద్కర్ సంఘాలు.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ,డాక్టర్ దేవరకొండ ఐలేశ్వర్ లు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు.దళితులపై ఉన్న వివక్షను నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఇతరులు ఎదుర్కోకూడదనే సంకల్పంతో అణగారిన వర్గాలకు అండగా నిలిచారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత అని కొనియాడారు. యువతకు అంబేద్కర్ మార్గములో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ రోజును (భీమ్ జయంతి అని కూడా పిలుస్తారు) దేశవ్యాప్తంగా సెలవుదినంగా పాటిస్తారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు.రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇవాళ పలువెల్పుల గ్రామం సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడశీ నాకు ఎంత గానో సంతోషం అనిపించింది అని అన్నారుఅలాగే .విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని,ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజాపాలన విధానం అని ఈ చరిత్రను సమాజం మరిచిపోతుందని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందన్నారు.రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు యువత ముందుకు రావాలని, అంబేద్కర్ చూపిన మార్గంలో సామాజిక న్యాయం సాధించాలని జై భీమ్ యూత్ కి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు రామంచ రమేష్,అలువాల ప్రశాంత్,మేకల రణధీర్,అలువాల అభినవ్, అలువాల శివ,అలువాల శ్రావణ్ కుమార్,సుమంత్,రక్షిత్, నిరంజన్,రాఘవ,కార్తీక్,యశ్వంత్, అద్భుతరావు,సాయిదీప్, అనిల్,సతీష్,అవినాష్,అఖిల్, మహేష్,రాజ్కుమార్,ఆదిత్యరాజ్, శ్రీకాంత్,వంశీ,శ్రీకాంత్, పసునూరి దేవేందర్,గ్రామ పెద్దలలు అలువాల రాజకొమురయ్య, అడ్వకేట్ శ్రీనివాస్,కరుణాకర్, శ్రీధర్,బాబు,చిరంజీవి,చుక్క ప్రశాంత్,లు పాల్గొన్నారు.





# మడిపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా క్రీడా సందడి







### కీ.శే. విజయ--కొమురయ్యల జ్ఞాపకార్థంగా బ్యాడ్మింటన్ లీగ్--01 పోటీలు నిర్వహణ

**హసన్‌పర్తి, ఏప్రిల్ 14, 2026 (జై భీమ్ న్యూస్)**

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మడిపల్లిలో కీ.శే. కాందారి విజయ జ్యోతి -- కొమురయ్యల జ్ఞాపకార్థంగా వారి కుమారులు కాందారి విద్యాసాగర్, కాందారి కిరణ్ కుమార్, అనిల్ కాందారిల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు "మడివల్లి బ్యాడ్మింటన్ లీగ్--01" పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు గ్రామస్థులు, యువత ఉత్సాహంగా స్పందించి భారీగా పాల్గొన్నారు. స్థానిక క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంతో పాటు యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించాలనే లక్ష్యంతో ఈ లీగ్‌ను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా డా. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ఆచరణలో పెట్టాలని పలువురు ప్రసంగకర్తలు పిలుపునిచ్చారు. క్రీడలు యువతను సన్మార్గంలో నడిపించే ముఖ్య సాధనమని వారు అభిప్రాయపడ్డారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ లీగ్‌లో జట్ల మధ్య ఉత్కంఠభరిత పోటీలు జరిగాయి. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో బూర సురేందర్, రాంప్రసాద్, ప్రవీణ్ కుమార్, చంద్రశేఖర్, జనార్ధన్ జట్టు విజేతలుగా నిలిచింది. రన్నర్-అప్ స్థానంలో కాందారి మహేందర్, జనార్ధన్, బూర రాజు, ప్రదీప్, శ్రీరాములు, రాజు జట్టు నిలిచింది. విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేసి సత్కరించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరినీ నిర్వాహకులు అభినందించారు. గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కాందారి విద్యాసాగర్, కాందారి కిరణ్ కుమార్, అనిల్ కాందారి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు కీ.శే. కాందారి విజయ జ్యోతి -- కొమురయ్యల జ్ఞాపకార్థంగా ఈ పోటీలను నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. సమాజంలో ఐక్యత, క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన సమానత్వం, న్యాయం మార్గంలో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామస్థుల సహకారం వల్లే ఈ కార్యక్రమం విజయవంతమైందని, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ బుర్ర రంజిత్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమం అభినందనీయమని అన్నారు. యువతలో ఐక్యత, క్రీడాస్ఫూర్తి పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని, ఇలాంటి కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ తరఫున ఎల్లప్పుడూ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ ప్రదీప్ మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచవచ్చని అన్నారు. ఈ లీగ్ విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించి యువత ప్రతిభను వెలికితీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఉమా సాగర్, సాయి చరణ్, విజయ్ కుమార్, కౌశిక్, జ్యోతి రాణి, కిరణ్ కుమార్, శ్రీ ఫణి చక్రిక, శ్రీ నందిక, సుకన్య, అనిల్ కాందారి, రుద్రాన్, అద్వైత, మాజీ ఎంపిటిసి గడ్డం బాలకిషన్‌తో పాటు గ్రామస్తులు బాబు, రమేష్, సునీల్, రాజ్‌కుమార్, మహేష్, శంకర్, మొగిలి, హరీష్, విజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ మతోన్మాద ఫాసిజం దేశానికి ప్రమాదకరం







### ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ జార్జి రెడ్డి
### టి.పి.టి.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్
### కె.యు.లో కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతిని స్మరిస్తూ "మార్నింగ్ వాక్"మొదటి గేటు ముందు ఘనంగా నివాళులు

**కాకతీయ యూనివర్సిటీ జై / భీమ్ న్యూస్ :**

భారతదేశంలో జరిగే లౌకిక, ప్రజాస్వామిక, ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచిగా కామ్రేడ్ జార్జి రెడ్డి నిలిచాడని, జార్జి స్ఫూర్తితో శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం నేటి విద్యార్థి, యువత సంఘటితంగా పోరాడాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పి.టి.ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ప్రస్తుత, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇండియన్ ఐన్ స్టీన్, హైదరాబాద్ చేగువేరా, ఉస్మానియా అరుణతార, పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జి రెడ్డి 54 వ వర్ధంతిని స్మరిస్తూ కె.యు. రెండవ గేటు నుండి మార్నింగ్ వాక్ కార్యక్రమం కొనసాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు జార్జ్ రెడ్డి అమర్ రహే,జీనా హైతో మర్ నా సిఖో- కదం కదం ఫర్ లడ్ నా సిఖో అంటూ జార్జ్ అమరత్వాన్ని స్మరిస్తూ కదం తొక్కారు. అనంతరం కె.యు. మొదటి ముందు జార్జి రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి, సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభకు ముఖ్య వక్తలుగా తెలంగాణ ప్రగతిశీల ఉపాధ్యాయ సంఘం (టి.పి.టి.ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, పి.డి.ఎస్.యు. పూర్వ విద్యార్థి రాష్ట్ర నాయకులు నున్న అప్పారావు, ఎం.డి నభీ (అడ్వకేట్), రాచర్ల బాలరాజు, పి.డి.ఎస్.యు. జాతీయ అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి, పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి లు హాజరై మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రశ్నించే వారిని అర్బన్ నక్సల్స్ గా, మత ఉన్మాదులను దేశ భక్తులుగా చిత్రీకరించి మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తున్నదని, ఇది దేశ ప్రజల ఐక్యతకు, దేశ లౌకిక వ్యవస్థకు, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తికి పెను ప్రమాదకరంగా మారుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మోడీ మతోన్మాదానికి, డోనాల్డ్ ట్రంప్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. నేటి విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని ప్రగతిశీల భావజాల వ్యాప్తికై కృషి చేయాలన్నారు. దేశంలోని పేదలందరికీ ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం సంఘటితమై విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. పూర్వ విద్యార్థులు ప్రశాంత్, రంజిత్, విష్ణు లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా విప్లవ విద్యార్థి సంఘాల (పి.డి.ఎస్.యు) నేతలు బి. నరసింహారావు, రాచకొండ రంజిత్ కుమార్, గుర్రం అజయ్, మర్రి మహేష్, బోయినపల్లి అజయ్,బి.వంశీ, అర్జున్, వి.కావ్య, పి.అనూష, దండు వినయ్, సంగీత, శివ, ఆదర్శ్ ,బీక్షిత్, అనిల్ రాంబాబు, పవన్, సాయి, గణేష్, హర్షిత, చందన, నందు, సిద్ధార్థ్, సద్దాం,చందు, అక్షర, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు అంబేద్కర్..

### రాజ్యాంగ పరిరక్షణ దేశ పౌరులందరిదీ
### పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్

**ఆత్మకూర్ / జై భీమ్ న్యూస్ :**





భారత రాజ్యాంగ నిర్మాత సకలజనుల సౌభ్రాతృత్వం కోరిన మహనీయుడు ప్రపంచంలోని చదువుల తల్లి సరస్వతి సుపుత్రుడు గా భారతదేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సీఐ ఆర్.సంతోష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు,స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ తన జీవితాన్ని ధారపోసి మానవాళికి సర్వ హక్కులు అందించి అనగారిన వర్గాలకు అండగా నిలిచిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ, మండలిలో తీర్మానం చేసి చట్టబద్ధత కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి పంపిస్తే బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీసీలు హక్కులు పొందకుండా బీజేపీ అడ్డుపడుతుందని మండిపడ్డారు. అంబేద్కర్ దేశ ప్రజాస్వామ్య పాలన కోసం అందించిన రాజ్యాంగం, బిజెపి కేంద్ర ప్రభుత్వ నియంత పాలనలో బంది కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులుగా అందరిదని మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బయ్య కుమార్ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బరుపట్ల కిరీటి,పరికరాల వాసు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, దళిత సంఘ ముఖ్య నాయకుడు మహేందర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు జేపాల్, ఓబిసి నియోజకవర్గ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,మాజీ ప్యాక్స్ చైర్మన్ ఎరుగొండ రవీందర్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు కాడబోయిన రవి, రాజకుమార్, కాంగ్రెస్ నాయకులు రేవూరి జలంధర్ రెడ్డి, అలువాల రవి పవిత్ర దళిత సంఘాల ముఖ్య నాయకులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నిమ్మాని శేఖర్ రావును ప్రశంసించిన జిల్లా కలెక్టర్ సత్య శారద,ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట : (జై భీమ్ న్యూస్)**

అంబేద్కర్ భవాన నిర్మాణానికి టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు ఐదు లక్షల రూపాయలు విరాళం ప్రకటించినందుకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రశంసించారు. మంగళవారం వరంగల్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు వరంగల్ కేఎంసి ఎన్.ఆర్.ఐ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్,ఎమ్మెల్యే నిమ్మాని శేఖర్ రావు అంబేద్కర్ సంఘాల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ నిమ్మాని శేఖర్ రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిమ్మాని శేఖర్ రావు మాట్లాడుతూ, అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ భవన నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. నిమ్మాని శేఖర్ రావు సేవలను అభినందిస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు శాలువాతో సత్కరించి, ఆయన అందించిన విరాళానికి అభినందనలు తెలిపారు.దళిత సంఘాల నాయకులు ఇలాంటి గొప్ప నిర్ణయాలు తీసుకొని భవనానికి 5 లక్షల రూపాయలు విరాళం ప్రకటించిన సందర్భంగా దళిత సంఘాల నుంచి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి,నాయకులు బిర్రు మహేందర్, మన్నె బాబురావు, చిలువేరు శ్రీనివాస్ తదితరులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడు మన అంబేద్కరుడు

### కత్తెరపల్లి దామోదర్ కేయూ జేఏసీ చైర్మన్





**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

జి డబ్ల్యూ ఎం సి వరంగల్ 17వ డివిజన్ పరిధి గాడేపల్లిలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని జాతీయ అవార్డు గ్రహీత పసునూరి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉద్యమ నేత కేయూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్, పుష్పాలంకరణ చేసిన అనంతరం దామోదర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరుపేద కుటుంబంలో జన్మించి కడు దరిద్రాన్ని అనుభవించి తను గొప్ప మేధాశక్తితో యావత్తు భారత దేశానికి కావలసిన రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడడం జరిగింది. బడుగు బలహీన వర్గాలుగా మనందరం ఆయన ఆశయాన్ని సాధించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కడిదల రాజు, జాతీయ అవార్డు గ్రహీత పసునూరి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్ట మేకల భరత్, శ్రవణ్ కుమార్, భరత్, బిఆర్ఎస్ నాయకులు పసునూరి సూరయ్య, వంశీ ప్రశాంత్ రింకు,గోపి బన్నీ,పండు ఇతరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది అనంతరం పండ్ల పంపిణీ కూడా చేయడం జరిగింది.

# ఈ విషయంలో మనమంతా ఏకమవుదాం

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక చర్యలు చేపట్టారు. జనాభా ప్రాతిపదికన ఈ ప్రక్రియ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఐక్య పోరాటానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌లకు ఆయన లేఖలు రాశారు. ఈ అంశంపై దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసికట్టుగా ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. లోక్‌సభ సీట్ల సర్దుబాటును దక్షిణాది రాష్ట్రాల రాజకీయ హక్కులపై జరుగుతున్న దాడిగా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. "దక్షిణాదిపై జరుగుతున్న ఈ దాడిని ఎదుర్కోవడానికి మనమంతా ఏకం కావాలి. ఢిల్లీలో మన గొంతుకను కాపాడుకోవాలి" అని తన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలకు బహుమతికి బదులుగా శిక్షపడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, రాజకీయంగా ప్రాబల్యం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ ప్రమాదాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అందరికంటే ముందుగానే గుర్తించారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. గత సంవత్సరం మార్చిలోనే చెన్నైలో దక్షిణాది రాష్ట్రాల నేతలతో సమావేశం నిర్వహించారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ స్ఫూర్తితో అందరూ కలిసి ముందుకు సాగాలని కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన సిద్ధాంతాలను గుర్తుచేస్తూ "చైతన్యవంతులను చేయండి, ఆందోళన చేయండి, సంఘటితం కండి" అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా



## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ క్రేజీ అప్‌డేట్:

## అలియా భట్, షాహిద్ కపూర్‌లతో భారీ స్కెచ్!

కీలక పాత్ర కోసం అలియాను చిత్రబృందం సంప్రదించినట్టు సమాచారం విలన్ పాత్ర కోసం తెరపైకి షాహిద్ కపూర్ పేరు గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ (వర్కింగ్ టైటిల్: డ్రాగన్) కోసం చిత్రబృందం భారీ తారాగణాన్ని రంగంలోకి దింపుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. 'ఆర్ఆర్ఆర్' తర్వాత ఎన్టీఆర్-అలియా జోడీని మళ్ళీ వెండితెరపై చూడాలని ఆశపడుతున్న అభిమానులకు ఇది తీపి కబురు. ఇప్పటికే చిత్రబృందం ఆమెతో సంప్రదింపులు జరిపిందని, అలియా కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.మరోవైపు, ఈ సినిమాలో పవర్‌ఫుల్ విలన్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మొదట ఈ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ను అనుకున్నప్పటికీ, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆయన తప్పుకున్నారు. ఇప్పుడు షాహిద్ కపూర్‌ను విలన్‌గా చూపించి పాన్-ఇండియా స్థాయిలో సినిమాపై అంచనాలు పెంచాలని ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నారట. ఈ భారీ తారాగణంపై అధికారిక ప్రకటన వస్తే, ఈ ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించడం ఖాయమని అభిమానులు అంటున్నారు.

## తొలిసారి అలాంటి పాత్ర చేస్తున్నా:

## 'లీసా'పై అనన్య ఆసక్తికర వ్యాఖ్యలు

అనన్య నాగళ్ల నటిస్తున్న 'లీసా' మూవీ ఫస్ట్ లుక్ విడుదల హీరోయిన్లకు ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు అరుదుగా వస్తాయన్న అనన్య ప్రస్తుతం చివరి దశలో ఉన్న 'లీసా' చిత్రం షూటింగ్ 'లీసా'లో తన పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించిందన్న అనన్య టాలీవుడ్ యువ నటి అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'లీసా'. జవహర్ లాల్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, టైటిల్‌ను నిన్న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ, కథ విన్న వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించానని తెలిపారు. "ఒక నటిగా నా పాత్రకు ప్రాధాన్యత ఉందా, కొత్తగా ఏం చేయగలను అని ఆలోచిస్తాను. 'లీసా'లో నా పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించింది. హీరోయిన్లకు ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు దొరకడం చాలా అరుదు. అందుకే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను" అని ఆమె వివరించారు. ఈ సినిమా తన కెరీర్‌లో కచ్చితంగా గుర్తుండిపోయే చిత్రంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సినిమాటోగ్రాఫర్ సతీష్ రెడ్డి అందించిన విజువల్స్ గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "గతంలో నేను నటించిన ఏ సినిమా విజువల్స్ చూసి కూడా ఇంతలా ఎగ్జైట్ కాలేదు. ఆయన పనితనం చూశాక నటిగా ఇంకా బాగా చేయాలనే స్ఫూర్తి కలిగింది," అని అనన్య కొనియాడారు. తెల్లవారుజాము వరకు షూటింగ్ చేస్తూ చిత్ర బృందం ఎంతో కష్టపడిందని ఆమె గుర్తుచేసుకున్నారు.





# నివేదా పేతురాజ్ సెకండ్ ఇన్నింగ్స్: కెరీర్‌పై మళ్లీ ఫోకస్

గతంలో రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడ్డ నివేదా తాజాగా మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకున్న రజిత్ మళ్లీ సినిమాల్లో బిజీ కావాలనుకుంటున్న నివేదా 'మెంటల్ మదిలో', 'చిత్రలహరి' వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు విరామం ఇచ్చి ఇప్పుడు మళ్లీ కెరీర్‌పై దృష్టి సారించింది. ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉన్న ఈ నటి, బిజినెస్ మేన్ రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడి 2023లో వెండితెరకు దూరమయింది.పెళ్లి చేసుకోబోతున్నట్టు ఇద్దరూ హింట్ కూడా ఇచ్చారు. ఈ తరుణంలో మనస్పర్థల కారణంగా వీరిద్దరూ విడిపోయారు. తాజాగా రజిత్ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకోవడంతో, నివేదా తన గతాన్ని వదిలేసి మళ్లీ సినిమాల్లో బిజీ అవ్వాలని నిర్ణయించుకుంది. గతంలో స్టార్ హీరోలతో నటించిన నివేదా... ఇప్పుడు కథలో ప్రాధాన్యత ఉన్న ఎలాంటి పాత్రనైనా (క్యారెక్టర్ రోల్స్) చేయడానికి సిద్ధమని మేకర్స్‌కు సందేశాలు పంపుతున్నట్టు సమాచారం. ప్రేమ కోసం, ఎదుగుతున్న కెరీర్‌ను పణంగా పెట్టిన నివేదా పరిస్థితిని చూసి నెటిజన్లు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిభ ఉన్న నటి కాబట్టి ఆమెకు మంచి కమ్‌బ్యాక్ లభిస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.